# <u>రామ లాలి మేఘ శ్యామ లాలి</u>

**రచన:** శ్రీ రామదాసు　　**రాగం:** మధ్యమావతి
**తాళం:** ఆది తాళం　　**క్రియలు:** 8

<u>**పల్లవి:**</u> రామ లాలి మేఘ శ్యామ లాలి |
తామరస నయన దశరథ తనయ లాలి ||

రామ లాలి..రామ లాలి
జో జో రామ జో జో

<u>**చరణం-1:**</u> అబ్జ వదన ఆటలాడి అలసినావురా |
బొజ్జలోపలరిగెదాక నిదురపోవరా||
|| రామ లాలి ||

<u>**చరణం-2:**</u> జోల పాడి జోకొట్టితె ఆలకించేవు |
చాలించమరి ఊరుకుంటే సంజ్ఞ చేసేవు ||
|| రామ లాలి ||

<u>**చరణం-3:**</u> ఎంతో ఎత్తు మరిగినావు ఏమి సేతురా |
ఇంతుల చేతుల తాకలకు ఏంతో కందేవు ||

రామ లాలి మేఘ శ్యామ లాలి |
తామరస నయన దశరథ తనయ లాలి ||

రామ లాలి..రామ లాలి
రామ లాలి..రామ లాలి

జో జో రామ జో జో ______ 4
మ్..... మ్.....
మ్..... మ్.....